
నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
శుక్రవారం
11,ఏప్రిల్ 2025

# రోడ్లు, కాలువల నిర్మాణానికి రూ.40 కోట్లు

**బొబ్బిలి-నవభూమి** బొబ్బిలి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఇంటర్నల్ రోడ్లు, కాలువల నిర్మాణానికి రూ.40కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు. బుధవారం బొబ్బిలిలోని దర్బారు మహల్‌లో పంచాయతీరాజ్ డీఈ, ప్రాజెక్ట్స్ డీఈలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎటువంటి రోడ్ల నిర్మాణం జరగలేదన్నారు. మాజీ మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు హయాంలో మంజూరైన పనులను గత ప్రభుత్వం విస్మరించడంతో దాదాపు 43 గ్రామాలకు రోడ్ల కనెక్టవిటీ లేకుండా పోయిందని ఆయన తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి విడతగా రూ.20కోట్లతో 16 గ్రామాల మధ్య పక్కా రోడ్ల నిర్మాణం జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను కోరానని చెప్పారు. రాబోయే నాలుగేళ్ల కాలంలో దశలవారీగా చేపట్టేందుకు రోడ్ల పనులపై సమగ్ర నివేదికను తయారు చేయాలని కోరామన్నారు. ఇంకా ఈ ఏడాదిలో ప్రతి గ్రామంలో రోడ్లు, కాలువలు నిర్మాణానికి రూ.40కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఈ నిధుల కోసం ప్రభుత్వాన్ని కోరతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో పీఆర్ డీఈఈ అప్పారావు, ప్రాజెక్ట్స్ డీఈఈ సీతంనాయుడు, టీడీపీ నాయకుడు అల్లాడ భాస్కరరావు, నాలుగు మండలాల జేఈలు రుక్మాంగదనాయుడు, రాజశేఖర్, రమేష్, సత్యంనాయుడు పాల్గొన్నారు.



## గాలయగూడెం మాజీ బ్యాంక్ అధ్యక్షులు రాము మృతి



**దెందులూరు ఏప్రిల్ 10 నవభూమి** :గాలాయిగూడెం మాజీ సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు. రిటైర్డ్ హెచ్ఎం. శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కూరం శెట్టి రాము (తుంగా రాము) అనారోగ్యంతో మృతి చెందారు. దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామానికి చెందిన కాపు సంఘం సీనియర్ రాష్ట్ర నాయకులు. గాలాయగూడెం సహాయ సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు గా .విద్య వేత్తగా ప్రధానోపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థుల అభివృద్ధి సంక్షేమం కోసం గాలాయగూడెం పనిచేశారు. గాలాయిగూడెం గ్రామ అభివృద్ధి శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషిచేసిన తుంగా రాము మృతి చెందడం బాధాకరమని పలువురు టిడిపి నేతలు అన్నారు. ఈ సందర్భంగా తుంగా రాము పార్థివ దేహాన్ని పలువురు ఉపాధ్యాయులు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఘనంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు





**దెందులూరు ఏప్రిల్ 10 నవభూమి** :ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఏలూరులో అంగరంగ వైభవంగా నిర్వహించారు. దెందులూరు నియోజకవర్గం టిడిపి నాయకులు. తెలుగు విద్యార్థి భాగం టి ఎస్ ఎన్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు. ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్. మండల బీసీ సెల్ అధ్యక్షులు పోతునూరు తెలుగుదేశం పార్టీ గ్రామ కార్యదర్శి నున్న లక్ష్మణ్ బాబు యాదవ్ కుమారి దమ్ బిర్యాని హోటల్ అధినేత దూదిపాల నాగరాజు యాదవ్. తిమ్మనగూడెం గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నర్రావుల సత్యనారాయణ తో పాటు పలువురు ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ కు బొకేను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## చల్ల చింతలపూడిలో సంపూర్ణ పోషణ వాటిక కార్యక్రమం



**దెందులూరు ఏప్రిల్ 10 నవభూమి** :నూతన ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యతో పాటుగా రసాయనక ఎరువులతో పండించిన కూరగాయలు ఆకుకూరలు కాకుండా సహజసిద్ధంగా పండించే కూరగాయలు ఆకుకూరలతో మంచి పౌష్టికాహారం తో సిద్ధం చేసి చిన్నారి పిల్లలకు గర్భిణీలు, బాలింతలకు అందించడం జరుగుతుందని దెందులూరు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సెక్టార్ సూపర్వైజర్ చిట్టెమ్మ అన్నారు. గురువారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని గౌడ వీధి అంగనవాడి కేంద్రం, యాదవుల పేటలోని అంగన్వాడి కేంద్రం తిమ్మన్నగూడెంలోని అంగన్వాడీ కేంద్రం ,కొత్త కమ్మవారిగూడెంలోని అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు సంపూర్ణ పౌష్టికాహారం అనే కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెక్టర్ సూపర్వైజర్ చిట్టమ్మ అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న సేవలు అందిస్తున్న పౌష్టికాహారంపై అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రోక్కం జయ రత్నకుమారి, చవలభారతి, ఎం కవిత అంగన్వాడి సిబ్బంది ఉన్నారు.

## ఆడమిల్లిలో ఫౌండేషన్ ప్లస్ స్కూల్ సందర్శించిన సర్పంచ్ గూడపాటి కేశవరావు

**దెందులూరు ఏప్రిల్ 10(నవభూమి):** విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల ప్రణాళిక తో బాగా చదివి అభివృద్ధి చెందాలని ఆడమిల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గూడపాటి కేశవరావు అన్నారు.ఏలూరు జిల్లాలోని కామవరపుకోట మండలం, ఆడమిల్లిలో ఫౌండేషన్ ప్లస్ స్కూల్‌ను సందర్శించిన ఆడమిల్లి పంచాయతీ సర్పంచ్ గూడపాటి.కేశవరావు ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం క్వాలిటీని పరీక్షించి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కేశవరావు ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పెట్టే భోజనం విషయంలో ఏమాత్రం నాణ్యత లోపించినా ఊరుకునే ప్రసక్తి లేదన్నారు.



# రేపటి నుండి శ్రీ రాట్నాలమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు

◆ 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవ వేడుకలు



**దెందులూరు ఏప్రియల్ 10 నవభూమి** :రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన అమ్మలగన్న అమ్మగా పేరుపొందిన పెదవేగి మండలం రాట్నాలకుంట గ్రామంలో వెలసిన శ్రీ రాట్నాలమ్మ వారి తిరునాళ్ల మహోత్సవ వేడుకలకు ఆలయ కార్యనిర్వహక అధికారి నల్లూరి సతీష్ కుమార్ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సవాలను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. ఏలూరు ఎంపీ పూట్టా మహేష్ యాదవ్ లు 12వ తేదీన ఉదయం 4:30కు హస్తా నక్షత్ర యుక్త కుంభ లగ్నం నందు శ్రీ రాట్నాలమ్మ తిరుణాల ఉత్సవములు పాంచాహ్నిక దీక్షతో శ్రీ మన్నే శ్రీనివాసరావు శ్రీమతి శివ పార్వతి దంపతులచే కలిసస్థాపన గావించి అత్యంత వైభవంగా అమ్మవారి ఉత్సవాలను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఎంపీ మహేష్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని శ్రీ రాట్నాలమ్మ ఆలయ ఈవో కార్యనిర్వాహక అధికారి నల్లూరి సతీష్ కుమార్ తెలిపారు. 13వ తేదీన శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలోనూ అలంకరణ ఉంటుందని ఆదివారం రాత్రి సినీ నటులు భానుచందర్ శ్రీ సాయి కిరణ్ పాల్గొంటారని తెలిపారు. 14వ తేదీ సోమవారం శ్రీ సరస్వతీ దేవి అలంకారం చేయడం జరుగుతుందని సోమవారం రాత్రి సుప్రీం ఆర్కెస్ట్రా వారిచే సినీ మ్యూజికల్ నైట్ ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జయవారం శ్రీ కనకదుర్గ దేవి అవతారంలో దర్శనమిస్తుందని ఉదయం 8 గంటల నుండి అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు రాత్రి సినీ సింగర్ ఉమా నేహా కాంబినేషన్లో రాక్ స్టార్ ఈవెంట్ వారిచే సినీ మ్యూజికల్ నైట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 16వ తేదీ బుధవారం రాజరాజేశ్వరి దేవి అలంకరణములో అమ్మవారు ఉంటుందని బుధవారం శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి శాంతి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని అనంతరం ఉదయం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనిరాత్రి శ్రీ రాజరాజేశ్వరి నాట్యమండలి వారిచే సత్య హరిచంద్ర నాటకం నిర్వహిస్తున్నామని కార్యనిర్వాహక అధికారి నెల్లూరు సతీష్ కుమార్. మరియు ఉత్సవ కమిటీ సభ్యులు మన్నే శ్రీనివాసరావు చైర్మన్. పామర్తి నాగమణి భూషణం. బొద్దు నాగప్రసాద్ దుర్గం చిట్టియ్య, విడుదల విజయలక్ష్మి రామచంద్రరావు. గడ్డం వాసుదేవరావు. ఉప్పలపాడు విజయలక్ష్మి గోపి కిషోర్. అంగిరేకుల శ్యామల నాగేశ్వరరావు. కరెండ్ల సత్యనారాయణ. మల్లెంపల్లి నాగ తిరుపతమ్మ సత్యనారాయణ. మెనుగు సత్యనారాయణ.పెద్దిశెట్టి గంగా రాజు.పామర్తి శ్రీనివాసరావు లు సభ్యులు తెలిపారు.

### పేదోళ్ళ సొంతింటి కల

# కూటమి ప్రభుత్వం... తీర్చేది ఎప్పుడు ?

◆ అర్హులైన వారందరికీ ఇల్లు ,ఇంటి స్థలాలు, బంజరు భూమి వెంటనే ఇవ్వాలి

◆ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డమాను వీరశేఖర్ డిమాండ్




**కాశినాయన ఏప్రిల్ 10 ( నవభూమి )** :పోరుమామిళ్ల మండలంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం, సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వీరశేఖర్, మాట్లాడు తూ పేదవాడి ఇళ్ల గురించి గొప్పగా చెప్పే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితోకాలయాపన చేయకుండ వెంటనే పరిష్కరించాలని వారన్నారు . అలాగే అర్హులైన వారందరికీ రెండు సెంట్ల ఇళ్ళ స్థలము ఇచ్చి , ఇల్లు నిర్మించాలని , భూ అక్రమ దారుల నుండి భూమి స్వాధీనం చేసుకొని బంజర భూమి కేటాయించాలని, ఇళ్ళు లేని పేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇండ్ల స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, సచివాలయాల్లో ఇచ్చిన 350 అప్లికేషన్లు ఎంక్వయిరీ చేసి అర్హుల జాబితా తేల్చి , కుటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకునే ప్రభుత్వం అని నిరూపించుకోవాలని వారు కోరారు. అదేవిధంగా తిరుపతి రెడ్డి కాలనీ వాసులకు జీవో నెంబర్ 30 ప్రకారం క్రమబద్ధకరించి వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు అన్నారు.నేటి పాలక ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం కాలయాపన చేయకుండా గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు ఎకరాల బంజర భూమి ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ అలుపెరగని పోరాటం చేస్తున్నదని చేస్తూ ఉంటుందని పేదవాడి కళ నెరవేరేంతవరకు పోరాటం ఆపదని వారి హెచ్చరించారు. అలాగే ఇంటి పట్టాల సాధన కోసం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు, ఆర్డీవో ఆఫీస్ వద్ద ధర్నా , నియోజకవర్గాల వ్యాప్త ంగా అన్ని ప్రాంతాలలో జరుగుతున్న కార్యక్ర మాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దిష్ట సమయాన్ని కేటాయించుకుని ప్రజలకు, పట్టాలు పంపిణీ చేయాలని వారి కోరారు లేనిపక్షంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలు చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, కార్యవర్గ సభ్యులు పివి రమణ, కేశవ, సలమాల చెన్నయ్య, సునీల్, ప్రసాద్, మండల నాయకులు రవీంద్ర, శ్రీనివాసులు షాహిదా, విశ్వాసమా , జ్యోతి, బాలమ్మ, రామసుబ్బయ్య, చంద్ర, అధిక సంఖ్యలో మహిళలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

### కవితకు దెందులూరు నియోజకవర్గం జనసేన నాయకులు

# కొఠారు ఆదిశేషు లక్ష్మీ దంపతులు సీరియస్ వార్నింగ్




**దెందులూరు ఏప్రిల్ 10 నవభూమి** :పవన్ కళ్యాణ్ అనుకోకుండా డిప్యూటీ సీఎం అయ్యారు అన్న తెలంగాణా ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై స్పందించిన దెందు లూరు నియోజకవర్గం జనసేన నాయకులు. ఆదిశేషు, లక్ష్మీ ప్రజలు హిందీ నేర్చుకోవాలన్నా పవన్ వ్యాఖ్యలపై మీ స్పందన ఏమిటని యాంకర్ కు సమాధానంగా తెలంగాణ ఎమ్మెల్సీ కవిత మా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సీరియస్ పొలిటీషియన్ ఏమీ కాదు, దురదృష్టవశాత్తు డిప్యూటీ సీఎం అయ్యారు అన్న కవితకు దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొటారు ఆదిశేషు,లక్ష్మి దంపతులు తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. కల్తీ లిక్కర్ కవిత నీ దృష్టిలో సీరియస్ పొలిటీషియన్ అంటే ఏమిటి..?? నీలాగా లిక్కర్ స్కామ్ చేసి 3 నెలలు జైలులో చిప్పకూడు తిని బెయిల్ మీద తిరుగుతున్నావు.. ఇదేనా సీరియస్ పొలిటీషియన్ అంటే..యావత్ తెలంగాణ ప్రజలు తలదించుకునే విధంగా, ముఖ్యంగా మహిళలు తలదించుకునేల లిక్కర్ స్కామ్ లో తీహార్ జైలుకు వెళ్లొచ్చిన నువ్వు కూడా మా జనసేన పార్టీ అధినేత, ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం గౌరవనీయులైన శ్రీ పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందనిపిస్తుందన్నారు.. మా అధినేత పది సంవత్సరాలు కష్టపడి ప్రజల్లో తిరిగి ప్రజల ప్రేమానురాగాలు పొంది, ఈ స్థాయికి వచ్చారన్నారు.. తప్ప నీలాగా నామినేటెడ్ పోస్టులను తీసుకోలేదు, అనే విషయం ఒకసారి గుర్తు చేసుకోవాల్సిందిగా కోరుకుం టున్నాం.. కొంతమంది నాయకులు వారి సొంత ఐడెంటిటీని కోల్పోతున్నాం, అనుకునే సమయంలో మా అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడడం మళ్ళీ జనాల్లో ఫోకస్ అవ్వాలని ట్రై చేయడం బాగా అలవాటు అయిపోయింది.. ఇంకొక్కసారి ఎవరైనా మా అధినేత గురించి తప్పుగా మాట్లాడితే మా పద్ధతిలో ప్రజాస్వామ్యబద్ధంగా చట్టబద్ధంగా తప్పక గుణపాఠం చెప్పవలసి వస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు.. మీరు చేసిన దిక్కుమాలిన పనులకి యావత్ తెలంగాణ ప్రజలు మిమ్మల్ని గద్దె దించి పక్కన కూర్చోబెట్టేశారు.. రానున్న రోజుల్లో డిపాజిట్ కూడా రాకుండా గల్లంతైపోతారు గుర్తుపెట్టుకోండని దెందులూరు నియోజకవర్గం జనసేన ముఖ్య నాయకులు ఆదిశేషు, లక్ష్మిలు అన్నారు.

### ఆధ్యాత్మిక పాదయాత్ర చేపట్టిన భక్తులకు

# ఎమ్మెల్యే దగ్గుపాటి సన్మానం

◆ రామేశ్వరం నుంచి కాశీ వరకు తమిళనాడు భక్తుల పాదయాత్ర ◆ ఇది తనకు దేవుడిచ్చిన అవకాశమన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

◆ భక్తులకు జిల్లాలో భోజనం, వసతి కల్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంత పురం ఏప్రిల్ 10 నవ భూమి** :. రామేశ్వరం నుంచి కాశీ వరకు పాదయాత్ర చేపట్టిన తమిళనాడు భక్తులకు ఎమ్మెల్యే దగ్గుపాటి తన వంతుగా సాయం అందించారు. 120 రోజుల పాటు సుదీర్ఘ పాదయాత్ర చేపట్టిన తమిళనాడు భక్తులు ఇటీవల అనంతపురం జిల్లాలోకి ప్రవేశించారు. అప్పటి నుంచి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వారికి అవసరమైన భోజనం, వసతి ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఇవాళ పాదయాత్ర అనంతపురంకి రావడంతో ఆయన నేరుగా వెళ్లి వారిని కలిశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సతీమణితో పాటు బంధువులు, ఆయన కార్యాలయ సిబ్బంది, పలువురు టిడిపి నాయకులు పాదయాత్ర చేస్తున్న భక్తులకు ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఇలా సాయం అందిస్తున్న దగ్గుపాటి కుటుంబానికి ఎప్పుడు మంచి జరగాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ 1983 నుంచి వీరంతా ప్రతి ఏడేళ్లకు ఓసారి ఇలా పాదయాత్ర చేయడం జరుగుతుందన్నారు. మొత్తం 2500 కిలోమీటర్లు పాదయాత్రగా వెళ్లడం అన్నది మామూలు విషయం కాదన్నారు. లోక కళ్యాణం కోసం చేస్తున్న ఈ యాత్రకు తన వంతు సహకారం అందించడం దేవుడు ఇచ్చిన అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే వారు 800కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారని.. ఇంకా 1700 కిలోమీటర్లు వెళ్లాల్సి ఉందన్నారు. మొత్తం 120 రోజులపాటు ఈ పాదయాత్ర సాగుతుందని వారికి అనునిత్యం భగవంతుడు అండగా ఉండి ముందుకు నడిపిస్తారని ఆయన ఆకాంక్షించారు. గతంలో నీలం సంజీవరెడ్డి ఉన్నప్పుడు అనంతపురం జిల్లాలో వీరికి ఇలాంటి సాయం అందించారని గుర్తు చేశారు. ఆ తర్వాత తనకు ఇలాంటి అవకాశం దక్కిందన్నారు. గతంలో ఎంపీపీగా ఉన్న సమయంలో కూడా వారు పాదయాత్ర చేస్తున్నప్పుడు ఇలానే భోజనం, వసతి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి గుర్తు చేసుకున్నారు. వారు ఏ ఆశయం కోసమైతే ఈ పాదయాత్ర చేస్తున్నారో అది నెరవేరే విధంగా దేశంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దగ్గుపాటి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకులు సింగమనేని రామాంజనేయులు, బోయపాటి రామచంద్ర, దగ్గుపాటి రాజా, వెంకటపతి, లక్ష్మీనారాయణ రెడ్డి, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పోతునూరు సోమవారప్పాడులో సంపూర్ణ పోషణ వాటిక కార్యక్రమం



**దెందులూరు ఏప్రిల్ 10 నవభూమి** :ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలోకి వచ్చే చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యతో పాటుగా రసాయనక ఎరువులతో పండించిన కూరగాయలు ఆకుకూరలు కాకుండా సహజసిద్ధంగా పండించే కూరగాయలు ఆకుకూరలతో మంచి పౌష్టికాహారం తో సిద్ధం చేసి చిన్నారి పిల్లలకు గర్భిణీలు, బాలింతలకు అందించడం జరుగుతుందని పోతునూరు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి. సోమవారపు పాడు సెక్టార్ సూపర్వైజర్ పద్మభూషణం అన్నారు . గురువారం దెందులూరు మండలం పోతునూరు గ్రామంలోని అంగనవాడి కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు సంపూర్ణ పౌష్టికాహారం అనే కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెక్టర్ సూపర్వైజర్ శ్రీదేవి అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న సేవలు అందిస్తున్న పౌష్టికాహారం వివరించారు. సోమవారపు పాడు సెక్టర్ పరిధిలోని పలు గ్రామాల్లో ని అంగన్వాడి కేంద్రాల్లో సెక్టార్ సూపర్వైజర్ పద్మభూషణం ఆధ్వర్యంలో సంపూర్ణ పోషణ మహోత్సవాలు నిర్వహించారు. అంగన్వాడి సహాయకులు గర్భిణీలు బాలింతలు సిబ్బంది పాల్గొన్నారు.

## సోమవరపుపాడులో భారీ అగ్ని ప్రమాదం

### సోమవారం పుట్టాడులో భారీగా ఆస్తి నష్టం



**దెందులూరు ఏప్రిల్ 10 నవభూమి** :దెందులూరు మండలం సోమవారపు పాడు పంచాయతీ పరిధిలోని ఏలూరు శివారు సోమవరప్పాడు దుర్గ క్వాయర్ ఇంపెక్స్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం జరిగింది. విద్యుత్ షార్ట్ తో మర్డర్ రావడంతో భారీగా ఎగిసి పడుతున్న మంటలు .మంటలను అదుపు చేసిన ఏలూరు అగ్నిమాపక సిబ్బంది.ఫ్యాక్టరీలో ఆ సమయంలో లంచ్ టైం వల్ల ఎవరు లేకపోవడంతో తప్పిన భారీ పెను ప్రమాదం లేకపోతే పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగే అవకాశం ఉండేది. లక్షల్లో ఆస్తి నష్టం జరిగింది.

## గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకుడు స్వర్గీయ బోదుల శ్రీనివాస్‌కు ఘన నివాళి


### పోతునూరులో బోదుల శ్రీనివాస్ సంతాప సభ



**దెందులూరు ఏప్రిల్ 10 నవభూమి** :దెందులూరు మండలంలోని పలు గ్రామ రెవెన్యూ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారిగా దెందులూరు మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అసోసియేషన్ కార్యదర్శిగా జిల్లా నాయకుడిగా దోసపాడు పోతునూరు ఉండ్రాజవరం దెందులూరు తోపాటు పలు గ్రామాల్లో గ్రామా రెవిన్యూ అధికారిగా ఎంతో నీతి నిజాయితీలతో పనిచేసిన గ్రామ రెవెన్యూ అధికారి బోధన శ్రీనివాసరావు సేవలు ప్రజలు మరువలేరని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. గురువారం దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో పోతునూరు గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ అధికారి బోదుల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన సంతాప సభను పోతునూరు స్వరాజ్ భవన్ లో కుటుంబ సభ్యులు గ్రామ రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో స్వర్గీయ దెందులూరు వీఆర్వో బోదుల శ్రీనివాసరావుకు పలువురు నివాళులర్పించారు. పోతునూరు గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్ తో పాటూ దెందులూరు మండల వీఆర్వోల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ అన్ని గ్రామాల వీఆర్వోలు శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలు వేసే నివాళు లర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం సంతాప సభ జరిగింది పలువురు ప్రముఖులు దెందులూరు గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేసిన బోదుల శ్రీనివాసరావు చేసిన సేవలను వారిలో కొనియాడారు.

## రామారావుగూడెంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం

### పనులు ప్రారంభించిన రామారావుగూడెం టిడిపి నాయకులు



**దెందులూరు ఏప్రిల్ 10 నవభూమి** :టీడీపీ కూటమి ప్రభుత్వంలో అందరికి అన్ని అవకాశాలు మెరుగు పరచడానికి కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామారావుగూడెం గ్రామ నాయకులు పర్వతనేని సుబ్బా రావు.బాలిన కామయ్య.దాసరి రాజు.పేరం యేసు దాసు.కొండ బ్రహ్మయ్య.వీరబోయిన వీరన్న.కొత్తపల్లి రాంబాబు. కాలి గోపి తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి రామారావుగూడెం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులను రామారావు గూడెం టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు.

## మంత్రి కొల్లు రవీంద్రకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె

**అనంతపురం ఏప్రిల్ 10 నవ భూమి :**అనంతపురం జిల్లాకు విచ్చేసిన మైన్స్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంత శివారు ప్రాంతంలోని ఆలమూరు రోడ్డు లో ఉన్న మాజీ మంత్రి నివాసానికి విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్ర కు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు కుటుంబ సభ్యులు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి, సౌభాగ్య రాణి దంపతులు పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. పల్లె నివాసానికి విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్రకు శాలువా కప్పి సన్మానించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో తే నీరు సేవించారు. అనంతపురం ,సత్యసాయి జిల్లా రాజకీయాలు, అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం పల్లె సింధూర కుటుంబ సభ్యులతో మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేకంగా పోటోలు తీయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల



తిప్పేస్వామి, సింగనమల నియోజకవర్గ త్రి సభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి , శ్రీధర్ చౌదరి, శ్రీరామ్ రెడ్డి, వెంకటప్ప, రాయల్ మురళీ ,తదితరులు పాల్గొన్నారు.

## సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె



**అనంతపురం ఏప్రిల్10 నవభూమి :**అనంతపురం సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి కార్యకర్తల కుటుంబాలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. నియోజకవర్గంలోని ఆమడగూరు మండలం ఆకులోల్లపల్లి గ్రామానికి చెందిన ముత్తిరెడ్డి ఆయన కుమారుడు విశ్వనాథరెడ్డి తోపాటు అయన కుటుంబ సభ్యులు ఆస్తి విషయంలో ఇతరులు దాడి చేయడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు.వారినీ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గురువారం సవేరా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అదే విధంగా బుక్కపట్నం మండల కేంద్రానికి చెందిన ఎస్సీ నరసింహులు కిడ్నీ సమస్యతో బాధపడుతుండటంతో ఆతన్ని పరామర్శించారు .అతనికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు .అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. మాజీ మంత్రితో పాటు ఆమడగూరు, బుక్కపట్నం టిడిపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## నూతన వధువరూలను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు నవభూమి :**అనంతసాగరంమండలం సోమశిల వైఎస్సార్సీపీ నాయకులు గుండుబోయిన వెంకటరమణ కుమార్తె వివాహం ఇటీవల జరగడంతో నూతన వధువరూలను ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆశీర్వదించారు.సోమశిల గ్రామంలోని గుండుబోయిన వెంకటరమణ నివాసానికి గురువారం వెళ్లిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నూతన దంపతులు బైనబోయిన ప్రశాంత్ కుమార్, భార్గవి దంపతులను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాభినందనలు తెలిపారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ నాయకులు ఉన్నారు.

## యల్లారమ్మకు అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు పోటెత్తిన భక్తులు





**ఉప్పలగుప్తం( నవభూమి)** ఉప్పల గుప్తం మండలం గొల్లవెల్లి గ్రామంలో జాతర మహెూత్సవం సందర్భంగా గురువారం గ్రామ దేవత కుంకుమ పూజలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం సాయంత్రం ఏడు గంటల నుండి అన్న సమాధాన గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది శుక్రవారం సాయంత్రం 8 గంటల నుండి అమ్మవారి జాతర, జరుగుతుందని శనివారం తీర్థం జరుగుతుందని అమ్మవారి ఉత్సవ కమిటీ తెలియజేశారు.

## చలివేంద్రాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలి

### 45 డివిజన్ కార్పొరేటర్ వేదవతి సుబ్బారెడ్డి

### చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ వేదవతి సుబ్బారెడ్డి



**నెల్లూరు,ఏప్రిల్ 10,(నవభూమి)::**వేసవి కాలంలో ప్రజలందరూ పలు జాగ్రత్తలు తీసుకోవాలని.. ఇంటి నుంచి బయటికి వచ్చినప్పుడు తప్పనిసరిగా మంచినీళ్లు,మజ్జిగ సేవించి.. ప్రజలందరూ ఆరోగ్యాలను కాపాడుకోవాలని 45వ డివిజన్ కార్పొరేటర్ వేదవతి సుబ్బారెడ్డి తెలిపారు.నెల్లూరు నగరంలోని 45వ డివిజన్ ప్రాంతంలో విజయమాల్ గేట్ సెంటర్ దగ్గర మజ్జిగ చలివేంద్రం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా 45వ డివిజన్ కార్పొరేటర్ వేదవతి సుబ్బారెడ్డి పాల్గొని.. స్థానిక నాయకులతో కలిసి మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని విజయమాల్ గేట్ సెంటర్ దగ్గర చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింద న్నారు.వారంలో ఒకరోజు మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుంద న్నారు.చలివేంద్రం ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉంటుందని.. చలివేంద్రాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాలు యాదవ్,సునీల్,బాబు,వెంకటరత్నం, సుధాకర్, మధుసూదన్ రావు,వాసు,ఎన్ వి రమణ, తదితరులు పాల్గొన్నారు.

# భూ దందాలో .. సరిలేరు మీకెవ్వరు!

◆ గోవిందా . . . ఇది మీ తమ్ముడు సత్యం రెడ్డి భూదందా ! ◆ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి స్వయనా తమ్ముడు డీసీ సత్య నారాయణ రెడ్డి అతని అనుచరులు





**కాశినాయన ఏప్రిల్ 10 ( నవ భూమి ):**పేదవాళ్ళు ఒక ఎకరా ప్రభుత్వ ఆక్రమించుకుంటే ఒంటి కాలు మీద వచ్చే రెవిన్యూ అధికారులు, రూ , 10 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి సుమారు 200 ఎకరాల వరకు కబ్జా చేస్తే అటు కన్నెత్తి చూడని పరిస్థితి రెవిన్యూ అధికారులు , కళ్ళు ఉండి కబోదుల వ్యవహరిస్తున్నారు. కబ్జా చేసిన ప్రభుత్వ భూమిలో అరటి , పంటలు సాగు చేస్తున్నారు. చుట్టూ ముళ్ళ కంచె ఏర్పాటు చేసుకొని అటు వైపు ఏ ఒక్కరని దరిదాపుల్లోకి కూడా రానివడం లేదు. బర్రెలు , గొర్రెల , పశువుల కాపరులు కొండకు వెళ్ళి మేతకు వెళ్ళాలన్న , అక్కడ కొండల్ని సైతం అక్రమదారులు ఆక్రమించుకొవడంతో మేము ఇంక ఎక్కడకి వెళ్ళాలి అనే ఆందోళనలో ఉన్నారు.ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిది కాశినాయన మండలం , వరికుంట్ల కావడంతో అతని స్వయన తమ్ముడు డీసీ సత్య నారాయణ రెడ్డి ప్రస్తుతం కాశినాయన మండలం జెడ్పీటీసీ గా పని చేస్తున్నారు. అలాగే అతని వియ్యంకుడు నల్లేరు , విశ్వనాధ రెడ్డి కి కూడా మండలంలో అన్ని గ్రామాల్లో మంచి పట్టు ఉన్నది . ఈ ఇద్దరికీ రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండటంతో గతంలో వైయస్సార్ పార్టీ అధికారంలో ఉన్నపుడు అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఏ ఒక్కరు కూడా పిర్యాదు చెయ్యాలన్న ముందుకు వచ్చే వారు కాదు, ఏ కేసులో అనవసరంగా ఇరికిస్తారో అనే భయం సామాన్య ప్రజలకు ఉండేది. ఈ మధ్య కాలంలో జిల్లాల్లో వైయస్సా ర్ నేతల భూదందాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. ఒకరిని చూసి మరొకరు పోటీపడి మరి ప్రభుత్వ భూములను కొల్లగొట్టి ఎస్టేట్లను నిర్మించుకుంటున్నారు. గతంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపటి అమర్నాథ్ రెడ్డి , వైఎస్ఆర్సిపి కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే గోవిందా రెడ్డి , తమ్ముడు సత్య నారాయణ రెడ్డి , బామ్మర్ది విశ్వనాథరెడ్డి, ఎస్టేట్లు ఈ మధ్యకాలంలో మన బద్వేల్ నియోజకవర్గంలో వెలుగులోకి వచ్చాయి. తాజాగా అక్కడ ఉంటాను ఇక్కడ ఉంటాను అనే విధంగా వ్యవహరిస్తు , నియోజకవర్గ ఏ టుగా చాలామని అవుతున్న బద్వేల్ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి తన బినామీ దారులు , కాశినాయన మండలం నాయునిపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆక్రమించుకొని సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. గత ప్రభుత్వంలో అధికారులు నాయకులు అనేక అక్రమాలకు పాల్పడ్డారు. గత ఐదేళ్ల కాలంలో వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన నాయకులు అక్రమాలు అన్ని ఇన్ని కావు మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయి. కొంతమంది రాజకీయ నాయకులు పలుకుబడి ఉపయోగించుకుని ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ ప్రభుత్వానికి శఠగోపం పెడుతున్నారు . . . రెవిన్యూ అధికారులు మాత్రము చూస్తున్నారే కానీ ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. సర్కార్ భూములకు హద్దురాళ్ళు లేకపోవడంతో ప్రభుత్వభూములను గుట్టు చప్పుడు కాకుండా ఆక్రమిస్తున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన అడిగే వారు ఉండరన్న ధీమాతో భూములను ఆక్రమించి దర్జాగా పంట సాగు చేసుకుంటూ ఉండడం గమనారం.: మండలంలోని నాయనిపల్లి గ్రామములో సుమారు 200 ఎకరాలకు పైగా సుమారు 10 కోట్లకు పైగా విలువ చేసే ప్రభుత్వ భూమి, కొండ పోరంబోకు భూములను ఆక్రమాదారులు ఆక్రమించుకొని పంటలు సాగుచేస్తున్నారు . . . బద్వేల్ ఎమ్మెల్సీ తమ్ముడు సత్య నారాయణ రెడ్డి , అతని పెదనాన్న తమ్ముడు పెద్ద సత్య నారాయణ రెడ్డి, గుప్పిట్లో 100 ఎకరాల వరకు ఆక్రమించుకున్నారు . సర్వే నెంబర్ 129 – 1 లో ( ఏ 319. 69 సెంట్లు ) కొండ పోరంబోకు ఉండగా అందులో దాదాపు 100 ఎకరాల వరకు ఆక్రమించుకున్నారు. సర్వే నెంబర్ 128 లో ( ఏ 0. 88) సెంట్లు గాను ఉన్న మొత్తం ఆక్రమదారులు ఆక్రమించుకున్నారు. సర్వే నెం 130 లో ( ఏ 162.09 సెంట్లు ) కొండ పోరంబోకు అండగా అందులో దాదాపు 100 ఎకరాల వరకు అతని అనుచర వర్గం వారు ఆక్రమించుకున్నారు. గ్రామములో ఎక్కడపడితే అక్కడ ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నాయో గుర్తించి , గద్దల్ల వాలిపోయి ఆక్రమించుకున్నారు. ఈ విషయం స్థానికంగా ఉన్న గ్రామ నౌకరు నుంచి మండల తహసిల్దార్ వరకు అందరికీ తెలిసిన ఏ ఒక్కరు కూడా స్పందించకపోవడం గమనర్హం. పెద్ద వాళ్ళతో మనకు ఎందుకులేనని అంత తెలిసిన తెలియనట్లుగా ఉండిపోయారు : పట్టించుకోని అధికారులు ప్రభుత్వ భూములపై ఎవరికి హక్కు ఉండదు కానీ కొంతమంది రాజకీయ నాయకులు గద్దల్ల వాలి గుట్టు చప్పుడు కాకుండా భూములను ఆక్రమించుకొని పంట సాగు చేసుకున్నారు. కేవలం రెవిన్యూ రికార్డులలో మాత్రమే భూమి ఉంటుంది తప్ప క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అన్ని సాగుభూములు కనిపిస్తున్నాయాయి. తప్ప ప్రభుత్వం భూములు మచ్చుకైనా కనిపించడం లేదు. ఇంత జరుగుతున్న రెవిన్యూ అధికారులు మాత్రం ఉలుకు పలుకు లేదు నిఘా పెట్టవలసిన అధికారులు నిద్రమత్తులో ఉంటే ప్రభుత్వ భూములు కనుమరుగుతున్నాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వ్యక్తమవుతున్నాయి. గతంలో వీఆర్వోలు పనిచేస్తున్న కాలంలో భూ ఆక్రమలు ఎక్కువగా జరిగినట్లు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.: హద్దులు లేకపోవడం తో ఇష్టారాజ్యం భూ రికార్డులను నమ్ముకున్న రెవిన్యూ అధికారులు ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయడం లేదు దీంతో భూ అక్రమలు మూడు పూలు ఆరు కాయలుగా సాగుతుంది. ఎవరికి కావాల్సిన ప్రభుత్వ భూమిని వారు సాగు చేసుకుంటూ విస్తరణ పెంచుకుంటూ దండుకుంటున్నారు. ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేయకపోవడముతోనే ఈ తతంగలు జరుగుతున్నాయి అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎప్పుడో ఏర్పాటు చేసిన హద్దు రాయిలు నేడు కనుమరగాయాయి. భూముల విలువలు పెరగడంతో కొంత రాజకీయ నాయకులు హద్దురాలను చెరిపేస్తూ ఆక్రమంగా పాల్పడుతున్నారు. ఖాళీగా కనిపిస్తే చాలు కబ్జా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ భూములను సర్వే చేసి హద్దురాలను ఏర్పాటు చేయాలని సర్కార్ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని, స్థానికులు కోరుతున్నారు. లేకుంటే ప్రభుత్వ భూములు కనుమరుగైతాయని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ భూమి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

: బినామీ పేర్లతో జలసిరి పథకం కింద బోర్లు కొండ పోరంబోకు భూమిలో ఒక ఒకర కూడా పట్టా లేకుండా 100 ఎకరాలలో 10 వరకు ఉచ్చిత బోర్లు వేశారు . అంటే ఊహించుకోవచ్చు. సామాన్య ప్రజలకు సొంత డబ్బులతో బోర్లు వెయ్యాలంటే స్థానిక విఆర్వో నుంచి మండల తహసిల్దార్ వరకు సంతకాలు పెట్టించుకోవాల్సి ఉంటుంది. అలాంటిది వీరికి ఒక ఎకరా పట్టా లేకున్నా బోర్లు వేశారు అంటే వీరికి అధికార్లు ఈ విధముగా సహాయపడుతున్నారో అర్థం చేసుకోవచ్చు . వీరికి కరెంట్ వాళ్ళు ఎవరు అనుమతులు ఇచ్చారో అర్థం కావడం లేదు కరెంట్ వాళ్ళ దగ్గరకు వెళ్లి తమకు ఒక స్తంభం వెయ్యమని రైతులు వందల సార్లు అర్జీలు ఇస్తే పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు ఆఘ మేఘలుగా కరెంట్ స్తంభాలు , విద్యుత్ ట్రాన్సఫర్లు కనెక్షన్ ఇచ్చారు.: సాగులో ఉన్న ఉన్న కొంత మంది విలేకరును బెదిరించి సాగులో ఉన్న భూమిని కూడా వదల్లేదు : మండలంలోని కొంత మంది విలేకరులు తమకు భూమి ఉంటే బాగుంటుందా కాదా ఉద్దేశంతో సర్వే నెంబర్ 130 లో దాదాపు 20 ఎకరాలు వరకు పెద్ద పెద్ద చెట్లు తొలిగించి , దుక్కి దున్నిన తరువాత అక్కడికి స్థానిక గ్రామములోని వరికుంట్ల గ్రామానికి చెందిన అల్లరిమూకలను పంపించి దుక్కి దున్నినా విలేకరులను బెదిరించి 2023 సంవత్సరంలో పంచాయితి కి విశ్వం నాథ రెడ్డి ఇంటి దగర పంచాయితీ పెట్టడం జరిగింది. పంచాయితీలో విశ్వనాధ రెడ్డి మాట్లాడుతూ మీరు ప్రభుత్వ భూమి ఆక్రమించారు. మీకు కావాలంటే మీరు ఎంత మంది కలసి చెట్లు తీసి సాగు చేశారో వారందరికీ ఒక్కొక్కరికి 2 ఎకరాల చొప్పున నేను పట్టా చేయిస్తాను అని హామీ ఇచ్చి , తదనంతరం నీ యబ్బకు నాయబ్బ అని కనీసం 2 ఎకరాలు కాదు కాద ఒకే సెంటు కూడా ఇవ్వకుండా మండల తహసీల్దార్ ను గుప్పిట్లో పెట్టుకొని కొండ పోరంబోకు భూమి దగ్గరకు రానికుండ చేశారు.. కనీసం పెట్టుబడి ఖర్చు లు అయిన ఇవ్వండి అని ప్రాధయ పడిన ఒక పైసా ఇవ్వలేదు. మొత్తం 5 మంది , అందులో 3 విలేకర్లు , 2 సాధారణ రైతులు , వీరందరికీ ఒక్కొకరికీ దాదాపు లక్ష వరకు ఖర్చు అయింటే వాళ్ళకు ఖర్చులు ఇవ్వకుండా బద్వేల్ ఎమ్మెల్సీ అనుచర వర్గం బెదిరింపులకు దిగినట్లు సమాచారం, కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి దొరల చేతిలో ఉన్న వందలాది ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని భూమిలేని నిరుపేదలకు ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.: గత వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో భూ తగాదాలు అన్నదమ్ముల సెటిల్మెంట్లు సెటిల్మెంట్లు చేసేవారు :గత వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో కాశీనాయన మండలాన్ని రెండు విభాగాలుగా విభజించుకొని పాలించుకునే వారు గత పాలకులు, ఓ భాగము జ్యోతి రోడ్డు , మరో భాగం అమగంపల్లి రోడ్డు , జ్యోతి రోడ్డు వైపు ఉన్న గ్రామాలైన ఆకుల నారాయణ పల్లి , నాయన పల్లి , వరికుంట్ల, బాలాయపల్లి , గొంటు వారి పల్లి , గంగనపల్లి , మిద్దెల, నరసాపురం, పిట్టుగుంట , తదితర గ్రామాలు ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి తమ్ముడు సత్యనారాయణ రెడ్డి సెటిల్మెంట్ చేసేవారు, అంగంపల్లి రోడ్డున మండల, చివరి గ్రామమైన అంబవరం, మొదలుకొని , అక్కంపేట, ఇటుకులపాడు, శావిసెట్టిపల్లి , కోడిగుడ్లపాడు , గన్నవరం , రెడ్డి కొట్టాల వరకు బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయ కర్త చూసుకునేవారు. తమ పరిధిలో ఉన్న గ్రామాల సమస్యలను, భూ తగాదాలను, అన్నదమ్ముల పంచాయతీలను, ఉద్యాగో కల్పనలో ను వీరి ప్రమేయం లేనిదే జరిగేవి కావు.ఆఖరికి రైతులలో కూడ విభజించే వారు. తాము ఇచ్చిన విత్తనాలనే రైతులు నాటుకోవాలని అలా ధిక్కరించినచో వారిని భయబ్రాంతులకు గురిచేశారు.: గతంలో వైయస్సార్ పార్టీలో ఉండి నేడు అధికార పార్టీలో నాయునిపల్లి గ్రామములో సర్వే నెంబర్ 131 లో రెవెన్యూ రికార్డుల ప్రకారం 6.80 సెంట్లు ఉండగా దాన్ని 43.40 సెంట్లు చేసుకున్న ఘనుడు : మండలంలోని గతంలో వైఎస్ఆర్ పార్టీలో ఉండి నేడు అధికార పార్టీలో ఉండి, కీలక నేత చెలామణి అవుతున్న ముదుమాల రమణ రెడ్డి అనే అతను నాయనిపల్లి రెవెన్యూ గ్రామంలో తమకు ఉన్న వాస్తవంగా ఉన్న రికార్డు ప్రకారం వారికి 6.80 సెంట్లు ఉండగా , దాన్ని 43.40 సెంట్లు చేసుకున్న ఘనుడు , అతని పేరు మీద అతని బంధువులు ,పెర్ల మీద ఆన్లైన్లో చేసుకోవడం జరిగింది. వీటిపై పలు రకాల లోన్లు , రైతు భరోసా , పిఎం కిసాన్ లాంటి ప్రభుత్వ పథకాలు కూడా లబ్ది చేసుకున్నారు. ఇతనిపై గతంలో కూటమి ప్రభుత్వం వచ్చిక గ్రామసభలలో నాయునిపల్లి గ్రామానికి చెందిన కొంత మంది పిర్యాదు చేశారు. అప్పుడేమో తొలగిస్తామని చెప్పినా రెవెన్యూ అధికారులు , నేటికి తొలగించకపోవడం గమనార్హం . : నాయనిపల్లి గ్రామములో గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో ఉండి నేడు కూటమి ప్రభుత్వం లో చాలా మని అవుతున్న మరొకరు కృష్ణయ్య కూడా కొండ పోరంబోకు ప్రభుత్వ ఆక్రమణ : : మండలంలోని నాయన పల్లి గ్రామానికి చెందిన , కృష్ణయ్య అనే వ్యక్తి నరసాపురం గ్రామానికి ఉన్న కొంతమంది రైతులు భూములను కొనుగోలు చేసి చుట్టుపక్కల ఉన్న 130 సర్వే నెంబర్లలో 3 0 ఎకరాల వరకు అతడు అతని అనుచరులు భందువులు కొండ పోరంబోకు ప్రభుత్వ భూమినీ ఆక్రమించుక్కున్నట్లు సమాచారం. అలాగే వరికుంట్ల గ్రామానికి చెందిన మలిమే ఓబయ్య , మలిమే నరసింహులు అనే వ్యక్తులు కూడా కొండ పోరంబోకు ప్రభుత్వ భూమినీ ఆక్రమించుకున్నారు. ఫారెస్ట్ రిజర్వ్ ఆనుకొని బాలాయపల్లి గ్రామానికి చెందిన మరొక వ్యక్తి ఏకంగా స్టేట్ ఫారెస్ట్ లో పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమినే దున్నకున్న అటు ఫారెస్ట్ అధికారులు , కానీ ఇటు రెవెన్యూ అధికారులు గాని అడిగే వారే లేరు. 2023 సంవత్సరంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారం ఉన్న సర్వే నెంబరు 128, 129 -1 , 130 లో విలేజ్ సర్వేయర్ , స్వరూప్ విలేజ్ నౌకరు సీమన్ , ఈ భూమి ప్రభుత్వ భూమి అని ఏ ఒక్కరు కూడా ఆక్రమించుకునే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఓ బోర్డును బాతిన దాన్ని గతంలో వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉండటంతో బతిన బోర్డును తొలిగించి సాగు చేసుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వారు స్పందించి ఆక్రమణ ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని భూమిలో నిరుపేదలకు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు: భూమిలేని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల వారికి రెండు ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలి :కాశినాయన మండలంలోని నాయన పల్లి రెవెన్యూ గ్రామంలో గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారము అడ్డుపెట్టుకొని కొన్ని వందల ఎకరాలు ఆక్రమించుకున్నారు. బడాబాబుల చేతిలో ఉన్న ప్రభుత్వ భూములను కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని మండలంలోని భూమి లేని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు రెండు ఎకరాల చొప్పున భూమిని పంచి పెట్టాలనీ జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పిడుగు మస్తాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

### రెవెన్యూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి

## పరిష్కరించేందుకు కృషి చేస్తాం



**నెల్లూరు,ఏప్రిల్ 10,(నవభూమి)::**క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులకు తలెత్తుతున్న రెవెన్యూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు.గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ,డిఆర్వో ఉదయభాస్కర్రావు,ఆర్డీవోలతో కలిసి రెవెన్యూ సమస్యలపై కలెక్టర్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బందికి క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న రెవెన్యూ సమస్యలపై కూలంకషంగా చర్చించారు. పలు పరిశ్రమలు,విద్యాసంస్థల ఏర్పాటుకు భూముల కేటాయింపు,ప్రైవేటు పట్టా భూములను నిషేధిత 22ఎ నుంచి తొలగించుట,రీసర్వే సమస్యలు, అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న ఇళ్ల క్రమబద్దీ కరణ,వెబ్ల్యాండ్లో ఎదువుతున్న సాంకేతిక సమస్యలు, అసైన్మెంటు భూముల కేటాయింపు, మ్యూటేషన్లు,పివోటి, ఇనాం యాక్ట్ల వర్తింపు,భూముల రిజిస్ట్రేషన్లో తలెత్తుతున్న సమస్యలు,చట్టపరంగా భూసమస్యల పరిష్కారంలో ఎదురవుతున్న పలు అంశాలను తహశీల్దార్లు,రెవెన్యూ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.రెవెన్యూ అధికారులు సూచించిన ప్రతి సమస్యపై కలెక్టర్ ఆనంద్,జేసీ కార్తీక్ సుదీర్ఘంగా చర్చించి పరిష్కారానికి తగు సూచనలు చేశారు. చట్టపరంగా, సాంకేతికంగా ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రెవెన్యూసమస్యలను రెవెన్యూ చట్టాలకు లోబడి పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూలో మ్యూటేషన్లు సక్రమంగా జరిగితే 99శాతం రెవెన్యూ సమస్యలు వచ్చే అవకాశం ఉండదన్నారు.తహశీల్దార్లు,రెవెన్యూ అధికారులందరూ రెవెన్యూ చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రతి సమస్యను సక్రమమైన పద్దతిలో పరిష్కరించేందుకు దృష్టిపెట్టాలన్నారు.రెవెన్యూ సమస్యల పరిష్కారంలో చట్టపరంగా ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి గాని,జేసీ దృష్టికి గాని తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సర్వేల్యాండ్ రికార్డుల ఎడి నాగశేఖర్, నెల్లూరు,కావలి,ఆత్మకూరు ఆర్డీవోలు అనూష, వంశీకృష్ణ,పావని,తహశీల్దార్లు,డిటిలు,ఆర్ఐలు, విఆర్వోలు పాల్గొన్నారు.



## కొండ ఎక్కి.. ఆటోలో వెళ్లి

**సాలూరు-నవభూమి:** రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డీవీజీ శంకరరావు బుధవారం సాలూరు మండలం మారయ్యపాడు, తాడిలోవ, పాలికవలస, పెదపథంలో పర్యటించారు. మారయ్యపాడు గిరిశిఖరాన ఉండడంతో పాటు రహదారి బాగులేదు. దీంతో ఆయన కొంత దూరం కొండపైకి నడిచారు. స్థానికులు కొంత దూరంలో ఆటో ఏర్పాటు చేయడంతో దానిలో ఆయన గ్రామానికి చేరుకు న్నారు. పెద మారయ్యపాడులో తాగు నీరు, అటవీ భూహక్కుల పట్టాలు, పా ఠశాల భవనం కావాలని తదితర సమ స్యలను గిరిజనులు ఆయనకు వివరిం చారు. చిన మారయ్యపాడు గిరిజనులు మినీ అంగన్వాడీ కేంద్రం కావాలని కోరారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాల సమస్యను వివరించారు. తాడిలోవ, పాలికవలస, పెదపథం గిరిజనులు కూడా ఆర్వోఎఫ్ ఆర్ పట్టాల సమస్యను వివరించారు. విద్యుత్ స్తంభాల ఏ ర్పాటుపై విన్నవించారు. ఆర్వోఎఫ్ఆర్పై తహసీల్దార్ రమణ ను ఆయన ప్రశ్నించగా 1150 పట్టాలు పెండింగ్లో ఉన్నా యని ఆయన చెప్పారు. ఆర్వోఎఫ్ఆర్ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. గిరిజనుల సమస్యలను కమి షన్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరానికి కృషి చే స్తుందని శంకరరావు తెలిపారు. ఆయనతో సాలూరు తహ సీల్దార్ ఎన్వీ రమణ, ఎంపీడీవో గొల్లపల్లి పార్వతి, ఎస్ఐ న ర్సింహమూర్తి, సాలూరు వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, మత్స విజయభాస్కర్, దండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
9 | విజయవాడ
శుక్రవారం
11,ఏప్రిల్ 2025

# వెంకటేశ్వర ట్రేడర్స్ హోల్ సేల్ అండ్ రిటైల్ షాపును ప్రారంభించిన దెందులూరుఎమ్మెల్యే చింతమనేని



**దెందులూరు ఏప్రిల్ 10 నవ భూమి** :ప్రతి ఒక్కరూ ఉద్యోగాల కోసం చూడకుండా స్వయం శక్తితో ఎదిగే విధంగా చిన్నచిన్న చిరు వ్యాపారాలు పెట్టుకుని అభివృద్ధి చెందాలని దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ అన్నారు. గురువారం దెందులూరు నియోజకవర్గం లోనిఏలూరు రూరల్ మండలం ఆశ్రమం ఆసుపత్రి సమీపంలో ఉన్న ఆటోనగర్ ఏ సెట్ ప్రాంతంలో కొత్తపల్లి ప్రశాంత్ నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ హోల్ సేల్ అండ్ రిటైల్ దుకాణాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాపార సముదాయాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ అధినేత ప్రశాంత్ ఆయన్ని ఘనంగా సత్కరించారు. ప్రశాంత్ ప్రారంభించిన వ్యాపారం అభివృద్ధి చెందాలని చింతమనేని ప్రభాకర్ ఆకాంక్షించారు. ముఖ్యంగా ఈ దుకాణంలో ఉల్లిపాయలు ,అల్లం , చింతపండు , వెల్లుల్లిపాయలు హోల్సేల్ మరియు రిటైల్ గా ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు ప్రొప్రైటర్ ప్రశాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు,) నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతూ్కరు నాని బాబు క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు . దోసపాడు గ్రామ సర్పంచ్ గోరింక యేసేబు, టిడిపి సీనియర్ నాయకులు అత్తులూరి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ నాయకులు మేదూరి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నెర్సు గంగరాజు, తెలుగుదేశం పార్టీ యువ నేత బొల్లే రాము, బొంతు శేఖర్, కళ్లెం ప్రసాద్, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు మరియు గోదావరి కాల్వ డిసి వైస్ చైర్మన్ ఆత్తూలూరి చంద్రశేఖర్.పోతునూరు తేదేపా నాయకులు నున్న లక్ష్మణరావు, సంపెంగ వేణుగోపాల తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ రైల్వే ప్రాజెక్టు పనులపై హై కోర్టు స్టే



**అమలాపురం ఏప్రిల్( నవభూమి ప్రతినిధి ):**అంబేద్కర్ కోన సీమ జిల్లా రైల్వే ప్రా,జెక్ట్ పనులపై హైకోర్టు స్టే విధించినట్లు న్యాయవాధి వి రమేష్ చంద్రవర్మ విలేకరులకు తెలిపారు. అంబేద్కర్ కొనసిమా జిల్లా పరిధిలోని శానపల్లి లంక.విలాస.మాగా సిరిపల్లి.తోత్తరమూడి. భట్నవిల్లి సహా 6 గ్రామాలకు సంబంధించి 64 మంది బాధితులు హైకోర్టు న్యాయవాది మంగెన శ్రీరామారావుని ఆశ్రయించడంతో కోర్టులో పిటిషన్ దాఖలు చేశారన్నారు. దీంతో కోటిపల్లి.. నర్సాపూర్ రైల్వే లైన్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ గౌరవ హైకోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులు ఇచ్చిందని న్యాయవాది వి రమేష్ చంద్రవర్మ తెలిపారు. పిటిషనర్లు 2013 చట్టం అమలు చేయాలని లేదా భూములు, ఇళ్లు తిరిగి ఇవ్వాలని కోరుతున్నారన్నారు.మరిన్ని వివరాలకు. తనను సంప్ర దించ వచ్చని వర్మ తెలిపారు.

## గ్రామీణ ప్రజలకు సేవలు అందించడమే ఆర్ఎంపి వైద్యుల లక్ష్యం

### రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం








**నెల్లూరు,ఏప్రిల్ 10, (నవభూమి):** :గ్రామీణ ప్రజలకు వైద్యం అందించడమే గ్రామీణ వైద్యుల లక్ష్యమని రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మహేష్ రెడ్డి పేర్కొన్నారు.రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమావేశాన్ని టౌన్ హాల్లో నిర్వహించారు.ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథులుగా రేడియాలజిస్ట్ డాక్టర్ వేనాటి ఉమామహేశ్వర్ రెడ్డి,గైనకాలజిస్ట్ డాక్టర్ మిధుల గుణపాటి పాల్గొని గ్రామీణ వైద్యులకు రోగికి అత్యవసర సమయంలో ప్రాథమిక చికిత్స చేసి.. ప్రాణాలు కాపాడే విధంగా పలు సూచనలు, సలహాలు అందజేశారు.అనంతరం ముఖ్య అతిథులైన డాక్టర్లకు రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా సభ్యులందరూ కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. పలువురు అసోసియేషన్ సభ్యులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సత్కరించి.. మెమొంటోలను అందజేశారు.ఈ సందర్భంగా రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మహేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ముఖ్యఅతిథులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లక్కు రామచంద్రారెడ్డి,జ్ఞాన కుమార్,పెనుబల్లి శంకర్ కిషోర్,అనిల్ కుమార్, వాణి,గ్రామీణ వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి మాజీ సైనికులతో ఆత్మీయ సమావేశం



**బాపట్ల – నవభూమి :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు రాష్ట్ర నూతన కమిటి సభ్యులు అన్నమయ్య జిల్లా వాల్మీకిపురంలో బాధిత మాజీ సైనికుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఓదార్పు నిచ్చారు. మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షులు కమిటీ మదనపల్లి పర్యటనకు వస్తుందని తెలిసిన వెంటనే మదనపల్లి అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు వారికి ఘనా స్వాగతం పలికారు.? మాజీ సైనికుని కుటుంబ సభ్యులను పరామర్శించి రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర మదనపల్లి అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు ల కోరిక మేరకు మాజీ సైనికులు అందరూ వాల్మీకిపురంలో ఆత్మహత్య చేసుకున్న మాజీ సైనికుని కుమారుడు వెంకటాద్రి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించి కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. మదనపల్లి డివిజన్ పరిధిలో ఉన్న మాజీ సైనికులు అందరిని ఐక్యంగా ఉంచుతూ, వారి సంక్షేమం కోసం అనునిత్యం పోరాడుతూ ఏకతాటిపై నడిపిస్తున్న సీనియర్ నాయకులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు ని తాంద్ర అభినందించారు. మదనపల్లి అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ మాజీ సైనికుల సమస్యలపై పోరాడటానికి నూతనంగా ఏర్పడిన రాష్ట కమిటీ స్తానిక అసోసియేషన్ లను కలుపుకుంటూ పర్యటించటం సంతోషం అని, వాల్మీకిపురం విషయంలో మదనపల్లి అసోసియేషన్ కు మద్దతు తెలియ జేయటమే కాకుండా రాష్ట్ర స్థాయిలో ఏర్పడిన కమిటి ఈవిధంగా మదనపల్లిలో మొదటి సారి పర్యటిస్తున్నందుకు మాజీ సైనికుల చరిత్రలో ఒక సరికొత్త ఒరవడికి నాంది పలికినట్లు సంతోషంగా ఉందన్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు పి విశ్వేశ్వర రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్ లు పలు విషయాలపై మాజీ సైనికులతో మాట్లాడి మాజీ సైనికుల ఐక్యతను ఇదేవిధంగా కాపాడుకోవాలి అని పిలుపునిచ్చారు.



## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలి




**బాపట్ల – నవాభూమి :** కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని లోక్ సభ ప్యానల్ స్పీకర్,బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ అధికారులకు సూచించారు.గురువారం స్థానిక కలెక్టరేట్‌లో దిశ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్,మానిటరింగ్ కమిటీ సమావేశం పార్లమెంటు సభ్యులు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా పార్లమెంటుసభ్యులు మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టిన పనులను అలసత్వం లేకుండాపూర్తి చేయాలన్నారు.జిల్లాను అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో అమలు చేస్తున్న పథకాలన్నిటిని ప్రజలకు చేరువు చేయాలని ఆయన చెప్పారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం 10 రకాల కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో పేదరికం నిర్మూలించడానికి జీరో పావర్టీని తీసుకురావడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు.రాష్ట్రంలో ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్తం తయారు చేయడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు.జిల్లాలో పూర్తిగా వెనుకబడిన మండలాలను గుర్తించి ఆ మండలాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోబోతున్నట్లు ఆయన చెప్పారు.జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధులతో మండల కేంద్రాల్లోలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు.జిల్లాలోని ప్రతి గ్రామంలో హౌస్ హెల్డ్ సర్వే చేపట్టి శిక్షణ ఇవ్వడానికి గుర్తించాలని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద రాబోయే సంవత్సరంలో 76 లక్షల పని దినాలను కూలీలకు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.జిల్లాలో నెలవారీగా లక్ష్యాలను పెట్టుకొని కూలీలకు పని దినాలు కల్పించాలని ఆయన చెప్పారు.జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సిమెంట్ రోడ్లు, సిమెంట్ కాలువలు, బీ.టీ రోడ్లు,గ్రావెల్ రోడ్లు,గోకులాలు పాఠశాల ప్రహరీ గోడలు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు.జిల్లాలో రహదారుల మరమ్మత్తులను ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఆయన అధికారులు చెప్పారు.జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.వేసవి సీజన్ దృష్ట్యా ఎక్కడ కూడా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా మే నెలలో మరొకసారి త్రాగునీటి పథకాలను నింపుకోవాలని ఆయన చెప్పారు.జిల్లాలో అమృత ధరా మెగా ప్రాజెక్ట్ రూ.3500 కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆయన చెప్పారు. అమృతధార మెగా ప్రాజెక్టు ద్వారా జిల్లాలో ప్రతి ఇంటికి త్రాగునీటి కొళాయిని ప్రభుత్వ మంజూరు చేస్తుందని ఆయన చెప్పారు.జిల్లాలో గ్రామీణ 2.0 పథకం క్రింద పేదలకు గృహాలు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన గృహనిర్మాణశాఖ అధికారులకు సూచించారు.గృహ నిర్మాణశాఖ మంజూరు చేసిన లేఅవుట్లలో త్రాగునీరు,విద్యుత్ సౌకర్యము,రోడ్లు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు.గతంలో గృహ నిర్మాణ శాఖ పాత స్కీములో గృహాలు మంజూరైన వారు ఇప్పుడు కొత్త స్కీం లోకి తీసుకొచ్చే విధంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు లబ్దిదారులకు అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు.జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో మంజూరు చేసిన అభివృద్ధి పనులను పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు.జిల్లాలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా రక్షిత మంచినీటి పథకాలను కృష్ణా జలాలు,సాగర కాలువల ద్వారా నింపడం జరిగిందని ఆయన చెప్పారు.బాపట్ల జిల్లాలో జరిగిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు రూ.1.48 కోట్లతో మూడు అంతస్తుల పాఠశాల భవనము మంజూరు చేశారని ఆయన చెప్పారు.జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కరించడానికి ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రతి సోమవారం నిర్వహిస్తు న్నామని ఆయన చెప్పారు.వికలాంగులు,గిరిజన ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రతి మూడవ శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు.ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని ఆయన చెప్పారు.జిల్లాలో త్రాగునీటి పథకాల మరమ్మత్తుల కోసం జలజీవన్ మిషన్ కింద 400 పనులు రూ.149 కోట్లలతో ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని ఆయన తెలియజేశారు.జిల్లాలో ప్రజలకు త్రాగునీటి అవసరాల కోసం 455 గ్రామపంచాయతీలో 1091 త్రాగునీటి పథకాలను సాగర్ నీటితో నింపామని కలెక్టర్ తెలియజేశారు.జిల్లాలో గ్రామీణ్ 2.0 పథకం క్రింద గృహాలను నిర్మించ డానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,ప్రకాశం జిల్లా పరిషత్ సీఇఓ చిరంజీవి,గుంటూరు జిల్లా పరిషత్ సీఇఓ బోసు,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు, గ్రామీణనీటి సరఫరా శాఖ ఎస్.సి అనంత రాజు,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

◆ రూ.25 లక్షల విలువ గల 36 ద్విచక్ర వాహనాలు స్వాధీనం ◆ కేసు వివరాలు వెల్లడిరచిన రేపల్లె డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు
◆ అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి









**బాపట్ల – నవభూమి :** చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు అలవాటు పడి రైల్వే స్టేషన్‌లు, బస్టాండ్, సినిమా హాల్స్ వద్ద పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను నకిలీ తాళంతో స్టార్ట్ చేసి దొంగిలించుకొన తీసుకువెళ్ళే అంతరాష్ట్ర దొంగలు ముఠాను బాపట్ల జిల్లా రేపల్లె పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. జిల్లాలోని భట్టిప్రోలు గ్రామంలోని హోసన్న మందిరం వద్ద ఒక ఇంటి ఆవరణంలో ఉన్న మోటార్ సైకిల్ దొంగతనానికి గురైంది. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులను సవాలుగా తీసుకొని రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేమూరు సిఐ పసుపులేటి వీరాంజనేయులు రేపల్లె రూరల్ సిఐ సురేష్ బాబుల సారధ్యంలో భట్టిప్రోలు, చెరుకుపల్లి ఎస్ఐలు శివయ్య, అనిల్ కుమార్ వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సిసి కెమెరాల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను బుధవారం అరెస్ట్ చేశారు. మీడియాతో డీఎస్పీ మాట్లాడుతూ తెనాలికి చెందిన పుట్టా శివశంకర్‌కు కోడి పందేల వద్ద చెరుకుపల్లి, భట్టిప్రోలు మండలాలకు చెందిన పీటా నాగ బాబు, దీపాల తేజ వెంకట శివ నాగ విజయ కుమార్‌లతో పరిచయం ఏర్పడిరది. ఆ పరిచయంతో శివ శంకర్ దొంగిలించిన వాహనాలను వారి వద్ద భద్రపరిచేవాడు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దిచక్ర వాహనాలకు పాల్పడుతున్న వీరిని అరెస్టు చేసి రూ.25 లక్షల విలువగల 36 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలు బాపట్ల జిల్లాలో 5 , గుంటూరు జిల్లాలో 4 , నెల్లూరు జిల్లాలో 5, ప్రకాశం జిల్లాలో 6 , కృష్ణ జిల్లాలో 10, కర్నూల్ జిల్లాలో 1, ఈస్ట్ గోదావరి జిల్లాలో 2 , తెలంగాణా రాష్ట్రంలో 3 , మొత్తం 36 ద్విచక్ర వాహనాలను దొంగిలించారు. శివశంకర్‌పై తెనాలి 2టౌన్ పోలీస్ స్టేషన్లో 3 దొంగతనం కేసులు నమోదు కాగా జైలు శిక్ష అనుభవించాడు. తెనాలి 3టౌన్ పిఎస్ నందు 2 దొంగతనం కేసులు, తెనాలి రూరల్ టౌన్ పిఎస్ నందు 2 దొంగతనం కేసులు, కొత్తపేట పిఎస్ నందు 1 దొంగతనం కేసు, దుగ్గిరాల పిఎస్ నందు 1 దొంగతనం కేసు, చిలకలురిపేట్ రూరల్ పిఎస్ నందు 1 దొంగతనం కేసు, ఒంగోలు 2 టౌన్ పిఎస్ నందు 1 దొంగతనం కేసు, ఒంగోలు రూరల్ పిఎస్ నందు 1 దొంగతనం కేసు, కనిగిరి పిఎస్ నందు 3 దొంగతనం కేసులు ఉన్నాయి. పీటా నాగ బాబు మీద చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ నందు చీటింగ్ కేసు ఉంది. రేపల్లె కోర్ట్ నందు విచారణ జరుగుతుందన్నారు. అంతరాష్ట్ర దొంగల ముఠాను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అరెస్ట్ చేసి ముద్దాయిల వద్ద నుండి 25 లక్షల విలువగల 36 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రేపల్లె డిఎస్పీ, వేమూరు, రేపల్లె రూరల్ సీఐ లను, భట్టిప్రోలు, చెరుకుపల్లి ఎస్ఐలను వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు.

## శక్తి యాప్ గురించి విద్యార్థినులకు అవగాహన





**బాపట్ల – నవభూమి :** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలోని డాక్టర్. ఎన్.టి.ఆర్ ఫుడ్ సైన్స్,టెక్నాలజీ,శ్రీచైతన్య జూనియర్ కళాశాలలలోని విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి మహిళా పిఎస్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.శక్తి యాప్ ఆవశ్యకత,వినియోగం గురించి వివరించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శక్తి యాప్ మహిళల భద్రత కొరకు రూపొందించబడిరదన్నారు.అత్యవసర పరిస్థితులలో పోలీస్ తక్షణ సహాయం అవసరమైనప్పుడు ఎంతగానో ఉపయోగపడుత ుందన్నారు. ఆపదలో చిక్కుకున్న విద్యార్థినిలు యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే దగ్గరలోని పోలీసులకు నిమిషాల వ్యవధిలో ఆ ప్రదేశానికి చేరుకొని రక్షణ కల్పిస్తారన్నారు.మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసే సమయంలో యాప్‌లోని సేఫ్ ట్రావెల్ అను ఆప్షన్ ఎంచుకుంటే సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడంలో సహాయపడుతుందన్నారు.యాప్‌లో మహిళలకు అవసరమైన సమాచారం పొందు పరచబడి ఉందన్నారు.సఖి ఒన్ స్టాప్ సెంటర్,అత్యవసర ఫోన్ నెంబర్లు,దగ్గరలోని పోలీస్ స్టేషన్,కార్యాలయాల వివరాలు వారి ఫోన్ నెంబర్ ఉన్నాయన్నారు.సఖి ఒన్ స్టాప్ సెంటర్ అందించే సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అండగా ఉంటుందన్నారు.మహిళల పిర్యాదులు స్వీకరించడానికి జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఉమెన్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ప్రతి మహిళా శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల శక్తీ బృందం ఎస్సై పి.జనార్ధన్‌రావు,ఉమెన్ ఏ.ఎస్సై ఎల్.లక్ష్మీరాజ్యం,కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



**బాపట్ల – నవభూమి :** ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో బాపట్ల మండలంలో అర్హులైన 8 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అందజేశారు.చెక్కులు అందుకున్న వారిలో తోటకూర నాగమణి,మెట్ల శివనాగేశ్వరమ్మ,పల్లా సామ్రాజ్యం, మద్దిబోయిన పెద్ద వెంకటేశ్వర్లు,నక్కల వెంకట్రావు,నూతక్కి వీరయ్య,ఇందేటి గోపి కుమార్ యాదవ్,దబ్బకోటి సామ్రాజ్యంలు ఉన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో జగన్ ముఖ్య సమావేశం

### ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి


### మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెల్లడి





**పెద్దకడబూరు ఏప్రిల్ 10 (నవభూమి) :**పెద్దకడబూరు మండల కేంద్రానికి చెందిన స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తాడేపల్లిలోని వైసీపీ క్యాంప్ కార్యాలయంలో జిల్లాల నేతలతో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు,నియోజకవర్గాల ఇన్చార్జులు, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు, మాజీఎంపీలు,మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం,పార్టీ బలోపేతం తదితర అంశాలపై జగన్ నేతలకు దిశానిర్దేశం చేశారు.ఈ ముఖ్య సమావేశానికి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నేతృత్వంలో పెద్దకడబూరు వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి పెద్దకడబూరు ఎంపీపీ శ్రీవిద్య,జెడ్పీటీసీ రాజేశ్వరి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,నియోజకవర్గాల ఇన్చార్జులు, ఎమ్మెల్సీలు ,ఎమ్మెల్యేలు, మాజీఎంపీలు,మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి మాజీ టిటిడి బోర్డు చైర్మన్ వై సీతారామరెడ్డి జన్మదిన వేడుకలు



**పెద్దకడబూరు ఏప్రిల్ 10 (నవభూమి) :**మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగరెడ్డి సోదరుడు వైసిపి మాజీ టిటిడి బోర్డు మెంబర్ వై.సీతారామరెడ్డి జన్మదిన వేడుకలు చిన్నకడబూర్ సర్పంచ్ ఆధ్వర్యంలో శివారెడ్డి స్వగృహం నందు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథి వై.ప్రదీప్ రెడ్డి కేక్ కటింగ్ చేశారు.అనంతరం నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ వై.సీతారామరెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నవీన్ రెడ్డి,శివారెడ్డి,చంద్ర రెడ్డి,లక్ష్మణ,మాధవరెడ్డి,నారాయణప్ప,నాగరా జు,గుడిసె నరసింహులు, గుడిసె దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## లోన్స్ వసూళ్ల పేరుతో వేధింపులకు గురిచేస్తే కఠినమైన చర్యలు

**బాపట్ల – నవభూమి :** ప్రైవేట్ బ్యాంక్ సంస్థలు లోన్స్ వసూళ్ల పేరుతో లోన్స్ తీసుకున్న వాళ్ళను ఇబ్బందులకు గురి చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ రాంబాబు,బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు,ఎస్‌హెచ్ఓ హరికృష్ణలు తెలిపారు.బాపట్ల పట్టణంలోని ప్రైవేట్ బ్యాంక్‌ల సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రైవేట్ బ్యాంక్ సంస్థలు లోన్స్ వసూళ్ల పేరుతో లోన్స్ తీసుకున్నవాళ్ళను వేదింపులకు గురి చేకూడదన్నారు.లోన్ తీసుకున్న వారు సకాలంలో లోన్స్ చెల్లించకపోతే కంపెనీ ద్వారా లీగల్‌గా నోటీసుల అందజేసి కోర్టు ద్వారా మాట్లాడుకోవాలని అదేశాలు ఇచ్చారు.ప్రైవేట్ బ్యాంక్ సంస్థల సిబ్బంది ఎవరైన వేదింపులకు గురి చేశారని మా దృష్టికి వేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.అదే విధంగా 10 సంవత్సరాలు వరకు జైలు శిక్ష పడుతుందని తెలిపారు.

